# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 13.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 188 ‖ వెల (Price) రూ.6.50

త్రయోదశి

శుక్రవారం, సూర్యోదయం: 6-37, సూర్యాస్తమయం: 5-43. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి రాత్రి 7-40 వరకు. నక్షత్రం: భరణి ఉదయం 7-40 వరకు, తదుపరి కృత్తిక తెల్లవారుజామున 5-47 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-49 నుంచి రాత్రి 8-17 వరకు. రాహుకాలం: ఉదయం 10-47 నుంచి పగలు 12-10 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-51 నుంచి ఉదయం 9-35 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-32 నుంచి పగలు 1-16 వరకు. అమృతకాలం: రాత్రి 3-35 నుంచి తెల్లవారుజామున 5-03 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## మనోవర్తికి అష్ట సూత్రాలు



- ఎనిమిది అంశాల ఆధారంగా భరణం నిర్ణయం
- విడాకుల కేసులపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు
- భర్త ఆర్థిక స్థితిని పరిగణనలోకి తీసుకోవాలని సూచన

› 7

## జగజ్జేత గుకేశ్



- ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ కైవసం
- ఫైనల్ గేమ్‌లో లిరెన్‌పై అద్భుత విజయం
- పిన్న వయసు ప్లేయర్‌గా అరుదైన రికార్డు

› 12



# జమిలికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

**వచ్చే వారమే పార్లమెంటు ముందుకు రెండు బిల్లులు**

- పార్లమెంటరీ కమిటీకి సిఫారసు చేసే అవకాశం
- లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎలక్షన్స్
- అనంతరం 100 రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు
- జమిలిని సమర్థిస్తున్న ఎన్డీఏ, వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ దిశగా మరో కీలక అడుగు పడింది. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' నిర్వహించేందుకు వీలుగా రెండు బిల్లులకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వచ్చే వారమే ఈ ముసాయిదా బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తున్నది. వీటిపై విస్తృత సంప్రదింపులు జరపాలని కేంద్రం భావిస్తున్నది. ఈ మేరకు పార్లమెంటరీ కమిటీకి బిల్లులను సిఫారసు చేయనున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కమిటీ ద్వారానే వివిధ రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరపాలని కేంద్రం భావిస్తున్నది. కాగా, జమిలి ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ వేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ మార్చిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నివేదికను సమర్పించగా, సెప్టెంబర్‌లో క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల › 7వ పేజీలో



› 12

## 70% గ్రామాల్లో బతుకమ్మ ఆడరు

- మిగిలిన గ్రామాల్లో అగ్రకులాల వాళ్లే ఆడుతారు
- యెన్నం వివాదాస్పద వ్యాఖ్యలు



› 8


## హైడ్రాతో చెడ్డపేరు

- కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు
- ఆ కారణంగానే ప్రభుత్వానికి ఇబ్బందులు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

## ఇల్లు కూల్చేస్తరేమోనని ఆటోడ్రైవర్ హఠాన్మరణం

› 8

- మూసీ బఫర్‌జోన్‌లో కూల్చివేతలంటూ ప్రచారం
- ఆందోళనకు గురై గుండెపోటుతో రవీందర్ మృతి
- రామంతాపూర్‌లో విషాదం



› 7

## ఏడుగురు నక్సల్స్ ఎన్‌కౌంటర్

- ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు
- మృతుల్లో ఇద్దరు మహిళలు



› 12

## హోంగార్డులకు అందని జీతాలు

- 12వ తారీఖు వచ్చినా రాని వేతనాలు.. ఇంటి నిర్వహణ ఖర్చులకు ఇబ్బందులు
- 5లోపు వేయాలని వేడుకోలు



› 10

## నాలుగు రోజులు 'ధరణి' బంద్

- డాటాబేస్ మార్పులు చేస్తున్నామన్న ప్రభుత్వం
- రెండు వారాలు ఆలస్యంగా ఎన్ఐసీ చేతికి పోర్టల్?






# లగచర్ల రైతుకు సంకెళ్లు



లగచర్ల రైతు హీర్యానాయక్ చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకువచ్చిన జైలు సిబ్బంది

**గుండెపోటు వచ్చినా బేడీలతోనే దవాఖానకు**

**లగచర్ల రైతుపై కాంగ్రెస్ సర్కార్ క్రూరత్వం**

**గిరిజన రైతు హీర్యానాయక్‌పై అమానవీయం**

**బేడీలు తీయకుండా ఈసీజీ, 2డీ ఎకో టెస్టులు**

- జైలు నుంచి జీపులోనే సంగారెడ్డి దవాఖానకు
- కలవకుండా తల్లిదండ్రులను అడ్డుకున్న పోలీసులు
- విమర్శలు వెల్లువెత్తడంతో నిమ్స్‌కు తరలింపు
- నా కొడుకు ఏదైనా జరిగితే రేవంత్‌రెడ్డే బాధ్యుడు
- ప్రాణాలు పోయినా మా భూములు ఇచ్చేది లేదు
- హీర్యానాయక్ తండ్రి రూప్లానాయక్ హెచ్చరిక
- కంది జైలులో మరో ఇద్దరు రైతులకు అస్వస్థత
- పరామర్శించిన సంగారెడ్డి ఎమ్మెల్యే ప్రభాకర్
- రైతుకు బేడీలు ఎందుకు వేసింద్రు?: సీఎం ఫైర్
- ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ వెల్లడి
- కంది సెంట్రల్ జైల్‌లో విచారణ ప్రారంభం
- సూపరింటెండెంట్‌పై విచారణకు ఆదేశం
- జైలర్ సంజీవరెడ్డిపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు!



లగచర్ల రైతు హీర్యానాయక్ తండ్రి రూప్లానాయక్, తల్లి లచ్చిమిబాయి

సంగారెడ్డి, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ) : తరతరాలుగా తమకు అన్నం పెడుతున్న భూమితో అనుబంధాన్ని వదులుకోలేక.. దౌర్జన్యంగా గుంజుకోజూసిన రేవంత్‌రెడ్డి సర్కార్‌కు ఎదురుతిరిగిన పాపానికి ఆ రైతు 30 రోజులుగా జైల్లో మగ్గుతున్నాడు. ఓవైపు మనోవ్యథ.. మరోవైపు వెంటాడుతున్న అనారోగ్యం కారణంగా గుండెపోటుకు గురైన ఆ గిరిజనుడికి ఉగ్రవాదికో .. దోపిడీ దొంగకో వేసినట్టు బేడీలు వేసి ఖాకీల వాహనంలోనే పోలీసులు దవాఖానకు తరలించారు. వదిలితే పారిపోతాడనుకున్నారో ఏమో! బేడీలు ఉండగానే వైద్య పరీక్షలు, ఇతర › 2వ పేజీలో



## అమానవీయ ప్రవర్తన క్షమార్హం కాదు

- అండర్ ట్రయల్ ఖైదీల హక్కుల ఉల్లంఘనే
- హైకోర్టు సీజే సుమోటోగా తీసుకోవాలి
- దీనిపై గవర్నర్ విచారణకు ఆదేశించాలి
- అరెస్టైన లగచర్ల రైతులకు థర్డ్ డిగ్రీ టార్చర్
- జడ్జికి చెప్తే భార్యాబిడ్డలకు ఇదేగతని బెదిరింపు
- 30 రోజులుగా రైతులు జైళ్లలోనే మగ్గేలా కాంగ్రెస్ సర్కారు కుట్రపూరిత వ్యవహారం
- రేవంత్ భూములు అడిగితే ఇవ్వకపోవడమే గిరిజనులు, పేద, చిన్న రైతులు చేసిన తప్పా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

› 2

# 50% ధాన్యమూ కొనలె!

- లక్ష్యం 91 లక్షలు... కొన్నది 40 లక్షల టన్నులు
- ముగింపు దశకు చేరుకున్న కొనుగోళ్ల ప్రక్రియ
- మరో 8-10 లక్షల టన్నులు వచ్చే అవకాశం
- సకాలంలో సమర్థంగా కొనుగోళ్లు చేపట్టని ఫలితం
- మెజార్టీ ధాన్యం ప్రైవేటు వ్యాపారుల గుప్పెట్లోకి ..
- సన్న ధాన్యం కొనుగోలు పరిస్థితి మరీ దారుణం
- లక్ష్యం 50 లక్షలు.. కొన్నది 14 లక్షల టన్నులే

హైదరాబాద్, డిసెంబర్ 12(నమస్తే తెలంగాణ): ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని చేరుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఈ వానకాలం సీజన్‌లో 91.61 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నది పౌరసరఫరాల సంస్థ లక్ష్యం. కానీ, ఇప్పటివరకు అందులో సగం కూడా కొనుగోలు చేయలేకపోయింది. ఈ నెల 11వ తేదీ వరకు 40.29 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. పౌరసరఫరాల సంస్థ పెట్టుకున్న లక్ష్యం చేరుకోవాలంటే ఇంకా 51.32 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుచేయాలి. కానీ, అంత భారీ మొత్తంలో ధాన్యం వచ్చే పరిస్థితి లేదు. ఇప్పటికే 80% వరకు ధాన్యం కొనుగోళ్లు ముగిశాయి. కొనుగోలు కేంద్రాలకు మరో 8-10 లక్షల టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నదని పౌరసరఫరాల సంస్థ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని చేరుకోవడం అసాధ్యమనే అభిప్రాయం అధికారుల్లో వ్యక్తమవుతున్నది. ఈ సీజన్‌లో 66.78 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 153 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని, ఇందులో ప్రభుత్వం 91 లక్షల టన్నుల › 10వ పేజీలో



తాండూరు ఎస్సీ హాస్టల్ సందర్శనకు వెళ్తున్న మాజీ మంత్రులు సబిత, సత్యవతి, బీఆర్ఎస్ నేతలను వికారాబాద్‌లో అడ్డుకుంటున్న పోలీసులు

# గురుకుల బాటపై సర్కారు ఉలికిపాటు

- తాండూరు ఎస్సీ హాస్టల్‌కు వెళ్తుండగా సబిత, సత్యవతి అరెస్ట్
- వికారాబాద్ వద్ద బీఆర్ఎస్ నేతల అడ్డగింత.. ఉద్రిక్తత
- రోడ్డుపైనే బైఠాయింపు.. అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలింపు
- పరామర్శకు వెళ్తే భయం ఎందుకు?: సబితాఇంద్రారెడ్డి
- కుట్రల సంస్కృతి కాంగ్రెస్‌దే: ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్
- ఆడబిడ్డలను అడ్డుకోవడం అమానవీయం: కేటీఆర్ › 6

# ఆర్బీఐ రిపోర్టు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

- దివ్యంగా వెలుగుతున్న తెలంగాణ
- ఇది దివాలా తీసిన రాష్ట్రం కానే కాదు
- కేసీఆర్ పాలనలోనే గణనీయ అభివృద్ధి
- 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్'తో వెల్లడి
- దీనిపై కాంగ్రెస్ మంత్రులు ఏమంటారు?
- వారిది అబద్ధాల ప్రచారం అని తేలిపోయింది
- బురద చల్లబోయి అందులోనే ఇరుక్కున్నారు
- 7 లక్షల కోట్ల అప్పులు అబద్ధమని స్పష్టమైంది
- వారి దుష్ప్రచారంతో రాష్ట్రం పరువుపోయింది
- ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి: హరీశ్‌రావు



గత డిసెంబర్‌లో కాంగ్రెస్ సర్కారు విడుదల చేసిన శ్వేతపత్రం అబద్ధాల కరపత్రమని ఇప్పుడు ఇంకా స్పష్టంగా తేలిపోయింది. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పులు రూ.7 లక్షల కోట్లకు చేరాయన్న రేవంత్ ప్రభుత్వ ప్రకటన వాస్తవదూరమని రుజువైంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన అప్పు కేవలం రూ.3,22,499 కోట్లు మాత్రమేనని ఆర్బీఐ రిపోర్టు పేర్కొంటున్నది. - హరీశ్‌రావు › 3